క్లుప్తంగా

ఎమ్మెల్యేకు సన్మానం



రాయపర్తి : పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) కూచన ప్రకాష్ సోమవారం పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు. తొలుత ఎమ్మెల్యే ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఇటీవలే తాను విధుల్లో చేరిన సందర్భంగా మండల అభివృద్ధి గురించి ఎమ్మెల్యేతో చర్చించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వల్లె వినోద్‌కుమార్, రాగన్నగూడెం మాజీ సర్పంచ్ రెంటాల గోవర్ధన్‌రెడ్డి, నాయకుడు వంగాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సభ్యులంతా ఆధార్ జిరాక్స్ ఇవ్వాలి

నల్లబెల్లి : స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సభ్యులందరూ కార్యాలయంలో ఆధార్ జిరాక్స్‌లతోపాటు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు అందించాలని డైరెక్టర్ బత్తిని మహేష్ కోరారు. మండల కేంద్రంలో విలేకరులతో ఆయన సోమవారం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వర్తించిన రైతులు కొత్త రుణాల కోసం, రుణమాఫీ వర్తించని రైతులు సంబంధిత ఆధారాలతో రుణమాఫీ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని చెప్పారు.

నివాళి



నర్సంపేట : నర్సంపేట ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సిరిపురం తిరుపతిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఆయన చిత్రపటానికి స్థానిక డివిజన్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో సోమవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు గొడిశాల సదానందం, బుర్ర వేణు, ముత్తోజు కిరణ్, ఆగారపు స్వామి, మహాదేవుని జగదీష్, కందుల శ్రీనివాస్‌గౌడ్, రాగం నరేందర్, పిట్టల కుమార్, మోహన్, నరేష్, రమేష్, శోభన్, ఇబ్రహీం, అఖిల్, సాయి, శ్రీకాంత్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



చెన్నారావుపేట : మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన పసునూటి భాగ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమారస్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నంద్యానాయక్ ఆధ్వర్యంలో సోమవారం రూ.5 వేల సాయం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. అనంతరం భాగ్య కూతురు కావ్యకు నగదు అందించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, మాజీ ఎంపీటీసీ అజ్మీర నంద్యానాయక్, నాయకులు తప్పెట సూరయ్య, స్వామి, తాళ్లపెల్లి స్వామి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఆర్ చేయూత



రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గబ్బెట వెంకటయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఇన్‌ఫ్రా సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి చేయూత అందించారు. సోమవారం ఆయన బాధిత కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించారు. గ్రామస్తులతో 50 కేజీల బియ్యం, 15 కేజీల మంచినూనె పంపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అనుబంధ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సురేందర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి సరికాదు

నర్సంపేట : మహిళా జర్నలిస్టులపై దాడి సరికాదని స్థానిక డివిజన్ సీనియర్ జర్నలిస్ట్, అసోసియేషన్ నాయకుడు గొడిశాల సదానందం అన్నారు. డివిజన్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడారు. కొడంగల్ నియోజకవర్గంలోని కొండారెడ్డిపల్లిలో మహిళా జర్నలిస్టులపై కొందరు వ్యక్తులు దాడి చేయడాన్ని ఖండించారు.

నర్సంపేట : మదర్స్‌ల్యాండ్ స్కూల్‌లో శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణలో చిన్నారులు



నెక్కొండ : గౌతమి విద్యానికేతన్ హైస్కూల్‌లో..



నర్సంపేట రూరల్ : బాలాజీ టెక్నో స్కూల్‌లో ఉట్టి కొడుతున్న బాలుడు



ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, పర్వతగిరి, చెన్నారావుపేట, గీసుకొండ, సంగెం, దుగ్గొండి, నెక్కొండ, నల్లబెల్లి, ఖానాపూర్, తదితర మండలాల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద చిన్నారులు శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణలతో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని సందడి చేసింది. పలు గ్రామాల్లో యాదవ, యువజన సంఘాలు వేడుకలు నిర్వహించారు. ఉట్టి కొట్టిన వారికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

-సాక్షి నెట్‌వర్క్



వర్ధన్నపేట : ఉట్టి కొడుతున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు



నర్సంపేట : అక్షర స్కూల్‌లో చిన్నారులతో చైర్మన్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, వనజ



నెక్కొండ : రాధాకృష్ణుల వేషధారణలో రితికశ్రీ, ప్రియాన్ష్



నర్సంపేట రూరల్ : శివాని పాఠశాలలో...



చెన్నారావుపేట : గోపిక వేషధారణలో మహ్మద్ అబ్దుల్ అలైనా



నర్సంపేట : గోపిక వేషధారణలో వామిక



నర్సంపేట : నిహిర



గీసుకొండ : రిషిత



పర్వతగిరి : చిన్నారి



సంగెం: వేదాన్ష్‌రాయ్



నల్లబెల్లి : చిన్నారులతో అంగన్‌వాడీ టీచర్ రజిత



నర్సంపేట : విద్యోదయ స్కూల్‌లో..



దుగ్గొండి : గిర్నిబావిలో ఉట్టి కొడుతున్న చిన్నారులు

అంతరాల్లేని సమాజ నిర్మాణమే ధ్యేయం



నియామక పత్రం అందిస్తున్న భాస్కర్

నల్లబెల్లి : అంతరాలు లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా జాతయ మానవ హక్కుల సంఘం పని చేస్తోందని రాష్ట్ర కమిటీ సభ్యుడు గోరవుడి భాస్కర్, జిల్లా అధ్యక్షుడు నల్ల రవికిరణ్ తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. మానవ హక్కుల అణచివేత లేని సమాజ నిర్మాణం కోసం సమాజంలోని ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆస్తులతో సంబంధం లేకుండా ప్రజలందరి హక్కులకు పాలకులు రక్షణ కల్పించాలని ఆకాంక్షించారు. అనంతరం మండల కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా మండలంలోని పంతులుపల్లికి చెందిన ఆవునూరి కిశోర్, ప్రధాన కార్యదర్శిగా గుమ్మడి వేణు, ఉపాధ్యక్షుడిగా ఉప్పుల శ్రీధర్, సభ్యులుగా హరీష్, యాకుబ్ పాషా, సాయికుమార్‌లను నియమించినట్లు తెలిపారు. సమావేశంలో సంఘం గ్రేటర్ వరంగల్ కమిటీ అధ్యక్షుడు చిరంజీవి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు నెహ్రూ నాయక్, ఎన్నికల కన్వీనర్ కొమ్ముల శ్రీనివాస్, అధికార ప్రతినిధి జరుపుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిపించండి'



సమావేశంలో మాట్లాడుతున్న శ్రావణ్‌కుమార్

చెన్నారావుపేట : యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బరిలో నిలిచిన బండి హరీష్‌ను గెలిపించాలని నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్‌కుమార్ కోరారు. మండలంలోని లింగగిరి గ్రామంలో ఆన్‌లైన్‌లో ఓటు వేసే విధానంపై అయన సోమవారం అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హరీష్‌ను బలపర్చినట్టు తెలిపారు. ఆన్‌లైన్ ఓటింగ్‌ను వినియోగించుకుని 4వ నంబర్‌కు ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో అభ్యర్థి బండి హరీష్, పార్టీ గ్రామ అధ్యక్షుడు అధ్యక్షుడు చిందం కుమార్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, మాజీ సర్పంచ్‌లు మాదారపు భాస్కర్, చంద్రయ్య, బొమ్మనపల్లి గణేష్, చరణ్ కుమార్, చీకటి రాజు, సోమయ్య, మల్లం వేణు, కుక్కల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

వర్ధన్నపేట : పట్టణంలోని పుస్కోస్ పాఠశాల విద్యార్థులు యోగా పోటీల్లో ప్రతిభ చాటారని కరస్పాండెంట్ సిస్టర్ మేరీ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను, పీఈటీ అన్నెపు రాజేంద్రను పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడారు. జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-10 విభాగంలో పాఠశాల విద్యార్థి అనిరుధ్ గోల్డ్, అండర్-12 విభాగంలో జి.నితీజ్ బ్రాంజ్ మెడల్ సాధించగా మీక్షిత్ నాయక్, యశ్వంత్ సైతం ఉత్తమ ప్రదర్శన ఇచ్చారని తెలిపారు. విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా ఆటపాటల్లో, యోగా లాంటి అంశాల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు.

ఆలయాల్లో శ్రావణమాస పూజలు

కాశిబుగ్గ: శ్రావణమాసం నాల్గో సోమవారాన్ని పురస్కరించుకుని కాశిబుగ్గ కాశీ విశ్వేశ్వరాలయంలో అర్చకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 9 కిలోల తేనెతో ఆలయంలోని సహస్ర లింగానికి భక్తులు అభిషేకం చేశారు. మధ్యాహ్నం 75 కిలోల అన్నంతో అన్నపూజ నిర్వహించి భక్తులకు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు.

బొమ్మల గుడిలో రుద్రేశ్వరుడికి రుద్రాభిషేకం

ఖిలా వరంగల్: శ్రావణమాసం సోమవారాన్ని పురస్కరించుకుని కరీమాబాద్‌లో కాశీ విశ్వేశ్వరస్వామి బొమ్మల గుడిలో రుద్రేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు కాపర్తి శంకర్‌శర్మ, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వొగిలిశెట్టి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో రుద్రేశ్వరుడికి మహాన్యాస రుద్రాభిషేకం చేశారు. రుద్రేశ్వరుడిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కొండూరు శివప్రసాద్, నాగపూరి అశోక్, పుప్పాల సంజీవ్, ఆలయ క్లర్క్ సరిత, సేవకుడు శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు.

జీపీ కార్యదర్శులకు పూర్తి అదనపు బాధ్యతలు

చెన్నారావుపేట : మండలంలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బోడ మాణిక్యం తండా పంచాయతీ కార్యదర్శికి చెన్నారావుపేట, జీడిగడ్డతండా కార్యదర్శి రాగి రాజ్‌కుమార్‌కు కోనాపురం, లింగగిరి కార్యదర్శి గన్నోజు శ్యాంప్రసాద్‌కు కందిగడ్డతండా పంచాయతీలకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

పరామర్శ



రాయపర్తి : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నాగుల రాంబాబును అతడి తండ్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన క్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పరామర్శించారు. మల్లయ్య మృతి బాధాకరమన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు మచ్చ రమేష్, నాయకులు కుంట రమేష్, గారె భిక్షపతి, మల్యాల నర్సింహమూర్తి, ఉస్మాన్, ఐత ఉప్పలయ్య, చందు లింగయ్య, కుంట రాజు, శ్రీనివాస్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వడ్లకొండలో..

పర్వతగిరి : మండలంలోని వడ్లకొండకు చెందిన నరుకుడు యాకమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ సోమవారం పరామర్శించారు. తొలుత మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆలయ నిర్మాణానికి కృషి

ఆత్మకూరు : మండల కేంద్రంలోని పంచకూట శివాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆ ఆలయ నిర్మాణాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఆలయ నిర్మాణ తీరును కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో ఫ్లోరింగ్, వాష్ రూమ్స్, లైటింగ్ తదితర పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయించాలని కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి కోరగా ఎమ్మెల్యే స్పందించారు.

కలుషిత నీరు సరఫరా

తొర్రూరు: మున్సిపాలిటీలో సరఫరా చేస్తున్న మంచినీరు కలుషితమై వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏడో వార్డులో స్థానిక మహిళలు నీళ్లు పడుతుండగా చేపపిల్లలు, చెత్తా చెదారంతో కూడిన నీళ్లు సరఫరా అయ్యాయని స్థానిక మహిళలు వాపోయారు. పట్టణానికి మిషన్ భగీరథ నీరు, మున్సిపాలిటీ నీరు సరఫరా అవుతున్నాయి. ట్యాంకుల శుభ్రత పాటించకపోవడం వల్లే కలుషిత నీరు సరఫరా అవుతున్నాయని చెప్పారు. ట్యాంకులు శుభ్రం చేసి నీటి సరఫరా చేయాలని సామాజిక కార్యకర్త బందు విజయ డిమాండ్ చేశారు.

నేత్రాల దానం

తొర్రూరు రూరల్: మండలంలోని చింతలపల్లికి చెందిన భారతి ఈనెల 16న మృతి చెందింది. నేత్రదానం చేయాలని లయన్స్‌క్లబ్ ఆఫ్ సేవా తరుణి ప్రతినిధులు మృతురాలి భర్త సేనాపతి, కుమారుడు మహేందర్‌లను కోరగా వారు అంగీకరించారు. నేత్ర నిపుణులను గ్రామానికి పంపించి నేత్రాలను సేకరించారు. సోమవారం చింతలపల్లిలో సేవా తరుణి అధ్యక్షురాలు వాణి ఆధ్వర్యంలో సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ నాగవాణి కుటుంబ సభ్యులను సత్కరించారు.

ఐకమత్యంతో ధర్మాన్ని పరిరక్షించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శివరాములు

నర్సంపేట : హిందువులందరూ ఐకమత్యంతో ధర్మాన్ని పరిరక్షించాలని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ), భజరంగ్ దళ్ రాష్ట్ర సంయోజక్ శివరాములు కోరారు. విశ్వహిందూ పరిషత్ 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ఆత్మీయ హిందూ సమ్మేళనానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలుగా ఉన్న హిందువులపై పాశవిక దాడులు జరుగుతుండడం బాధాకరమన్నారు. హిందువులు ఏకమై వీహెచ్‌పీ కమిటీలు ఏర్పాటు చేసి ధర్మ రక్షణకు పాటుపడాలని సూచించారు. సమావేశంలో ఆర్ఎస్ఎస్ సంఘ్ చాలక్ మోతె సమ్మిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కేశిరెడ్డి జైపాల్, జిల్లా ఉపాధ్యక్షురాలు డాక్టర్ వనజ, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, జిల్లా కార్యదర్శి వెలగందుల రాజు, జిల్లా సహాయ కార్యదర్శి మల్యాల రవి, నర్సంపేట కార్యదర్శి వేల్పుల శ్రీధర్, భజరంగ్ దళ్ కన్వీనర్ మెరుగు శోభన్‌కుమార్, దుర్గ వాహిని సంయోజిక కల్పన, మాతృ శక్తి రేణుక, కల్పన, భారతి, అరుణ, జాంబవ్, వెంకట్, రవీందర్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి ఇద్దరి సస్పెన్షన్



సమావేశంలో మాట్లాడుతున్న నవీన్

ఖానాపురం : కాంగ్రెస్ నుంచి ఇద్దరిని సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మగాని నవీన్ తెలిపారు. మండలంలోని మంగళవారిపేటలో సోమవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామానికి చెందిన మేకల లింగయ్య, బానోతు పంతులు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్టు తెలిపారు. నాయకులు, కార్యకర్తల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నట్టు తెలిసిందన్నారు. ఈ క్రమంలోనే వారిని సస్పెండ్ చేసినట్టు చెప్పారు. ఇక నుంచి వారికి పార్టీతో సంబంధం లేదన్నారు. పార్టీ, శ్రేణుల పట్ల అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా బాధ్యతగా పని చేయాలని సూచించారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ ఫూల్‌సింగ్, నాయకులు పులిగిల్ల నాగరాజు, కొమురయ్య, ఇంద్రారెడ్డి, స్వామిదాసు, యాకన్న, వెంకన్న, కుమారస్వామి, లింగయ్య, ఐలయ్య, రమేష్, శ్రీనివాస్, బాలకృష్ణ, మల్లేశ్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



ట్యాంకును శుభ్రం చేస్తున్న కార్మికుడు

పర్వతగిరి : ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి మాలోతు శంకర్ కోరారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని, పీహెచ్‌సీ, మార్కెట్, బస్టాండ్ వద్ద ఉన్న ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను పంచాయతీ సిబ్బందితో ఆయన సోమవారం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రం చేయించినట్టు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.